మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

వేతనం పెంచరు.. రెగ్యులర్ చేయరు..!

సమ్మెలో పాల్గొన్న ఇంజనీరింగ్ విభాగం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు (ఫైల్)

- సమాన పనికి సమాన వేతనం ఎప్పుడిస్తారు..?

- సమ్మెబాట పట్టిన నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు

కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్ సోర్సింగ్ కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారు. రెగ్యులర్ చేయరు..వేతనంపెంచరు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినా ఎక్కడా అమలు కావడం లేదు. జీతాలను పెంచి, రెగ్యులర్ చేయాలని ఆందోళనకు దిగారు. మూడురోజులు నిరసన తెలిపినా పాలకులు స్పందించక పోవడంతో అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చి ఈనెల 9 నుంచి సమ్మె బాటపట్టారు. ఈనేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం ....

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఇంజినీరింగు విభాగంలో 25 నుండి 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నవారి జీతం మాత్రం పెరగడం లేదు. గొర్రె తోక బెత్తెడే అన్నచందంగా ఉంది. నీటి సరఫరా విభాగం హెడ్‌వాటర్ వర్క్స్, వాటర్ లైన్మెన్, ఫిల్టర్స్, లీకేజ్ మెకానిక్స్, పంప్ ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్స్, వీధి దీపాలు, పార్కు, కంప్యూటర్ ఆపరేటర్స్, ట్యాప్‌ఇన్‌స్పెక్టర్స్, డ్రైవర్స్, బోర్వెల్ మెకానిక్స్, వాచ్‌మెన్లు ఇలా అన్ని రకాల వృత్తులలో 300 మంది కార్మికులు కొనసాగుతున్నారు. విధులను బాధ్యతగా నిర్వహిస్తున్నా ఇంతవరకు పర్మినెంట్ చేయలేదు. గత ప్రభుత్వంలో వారికి ఇచ్చే సంక్షేమ పథకాలు కూడా తీసి వేశారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో జీతాలు చాలక అర్ధాకలితో అలమటిస్తూ వృత్తులు చేస్తూ ఉన్నారు. వారి తల్లిదండ్రుల పెన్షన్లు కూడా తీసివేయడంతో ఆర్థికంగా దిగజారి అప్పులు చేసే జీవితాలు గడపాల్సిన పరిస్థితి నెలకొంది. వారు కరోనా సమయంలో కుటుంబాలకు దూరంగా ఉండి ప్రాణాలను తెగించి పనులు చేశారు. కానీ పారిశుధ్య కార్మికులకు పబ్లిక్ హెల్త్ వారికి మాత్రమే హెల్త్ అలయన్స్ రూ.6000 ఇచ్చారు. వారికి ఎలాంటి హెల్త్, అలవెన్స్ ఇవ్వలేదు. 2023 డిసెంబర్‌లో జరిగిన మున్సిపల్ జీతాల పెంపు గురించి ఇతర సమస్యలు పరిష్కారం కోసం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో తోటి పారిశుధ్య కార్మికులకు మాత్రమే రూ.15000 జీతంతో పాటు హెల్త్ అలవెన్స్ రూ.6000జత చేసి రూ.21 వేలు ఇస్తున్నారు. డ్రైవర్స్ కు రూ.24500 జనవరి నుండి ఇస్తున్నారు. వారివృత్తులను విభజించి సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ ఇలా కేడర్ల వారిగా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అందుకు 9 మంది ఐఎఎస్ ఆఫీసర్లను కమిటీగా ఏర్పాటు చేశారు. వారు ఒక రిపోర్టును తయారు చేసి రిపోర్టు ఫైల్ నెంబర్ 679873 /9- 2 - 2024 ప్రకారం జీతాలు అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం కాలయాపన చేసింది, అప్పుడు కూడా అన్యాయం చేశారు. ఆ తర్వాత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం వచ్చింది. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కూడా రెండుసార్లు కలిసి సమస్యలు తెలిపారు. చీఫ్ సెక్రటరీ ఎంఎయుడి అధికారి అయిన అనిల్ కుమార్ సింగల్ , సిడి ఎంఎ అధికారి హరి నారాయణ లను కూడా రెండు సార్లు కలిశారు. జీతాలు పెంచాలని కోరుతూ వినతి పత్రాలను ఇచ్చారు. అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారమై తమకు న్యాయం చేయమని కోరుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారు.

డిమాండ్లు : మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు పదేళ్ల సర్వీస్ ఉన్న వారిని పర్మనెంట్ చేయాలి. జిఒ నెంబర్ 63 ప్రకారం స్కిల్డ్, హైస్కిల్డ్ జీతాలు అమలు చేయాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలి. రిటైర్మెంట్ అయిన కార్మికులకు బెనిఫిట్స్ కింద రూ.10 లక్షలు, కనీస పెన్షన్ కింద రూ.పదివేలు కార్మికునికి ఇవ్వాలి. మరణించిన కార్మికుని కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. సాధారణ మరణం పొందిన కార్మికుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రూ.ఐదు లక్షలు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.15 లక్షలు అమలు చేయాలి. అనారోగ్య కారణాలవల్ల విధినిర్వహణ చేయలేని కార్మికుని బదులుగా కుటుంబంలోని ఒక వ్యక్తికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సరెండర్ లీవ్ ప్రతిఫలాలను అమలు చేయాలి. 55 ఆదివారాలు, 17 జాతీయ పండుగలు, రెండవ శనివారాలలో కూడా పనిచేస్తున్నారు. 84 రోజులను సెలవు దినాలుగా అయినను పరిగణించాలి. హెల్త్ కార్డులు ఇవ్వాలి. యూనిఫామ్ లు రక్షణ పనిముట్లు ఇవ్వాలి. పై డిమాండ్ల సాధన కోసం కార్మికులు సమ్మెబాట పట్టారు.

పదేళ్ల సర్వీస్ ఉన్న వారిని పర్మినెంట్ చేయాలి

- ఎపి ఇంజనీరింగ్ విభాగం అవుట్‌సోర్సింగ్ కార్మికులు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసులు

పదేళ్ల సర్వీస్ ఉన్న వాళ్ళందరినీ పర్మినెంట్ చేసి టెక్నికల్, నాన్ టెక్నికల్ జీతాలను అమలు చేయాలి. తాను వాటర్ పంప్‌హౌస్‌లో 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న, తనకిచ్చే రూ.15 వేల ల్లో పిఎఫ్, ఇఎస్ఐ కట్ చేసి రూ.13, 087 మాత్రమే ఇస్తున్నారు. నాన్ టెక్నికల్ వారికి రూ.24,500, టెక్నికల్ వారికి రూ.29,200 ఇవ్వాలి. రాష్ట్ర నాయకులతో ప్రభుత్వ ఈనెల 18న చర్చలు జరుపుతామని తెలిపారు. చర్చలు సఫలం అయితే విధుల్లో చేరుతాం. సఫలం కాకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం.

కుటుంబ పోషణ భారమైంది

- పార్క్,డివైడర్ల క్లీనింగ్ కార్మికురాలు కె.జ్ఞానమ్మా

నేను 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న, జీతం మాత్రం పెరగడంలేదు. కుటుంబ పోషణ భారమై పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పులు వడ్డీలు కట్టలేక పోతున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచి ఆదుకోవాలి.

పదోన్నతులను వెంటనే కల్పించాలి

- ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రెండు దశాబ్దాలుగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు జెఎల్ ,డైట్, లెక్చరర్స్ ఎంఇఒ డిప్యూటీ డిఇఒ, డిఇఒ పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలు నేతలు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని స్థానిక టౌన్ మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు జి.ఓంకార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హెచ్ఎం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ , యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌పాటి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు గోకారి, ఆపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఆప్త జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి ఎపిటిఎఫ్(1938)అధ్యక్షులు ఇస్మాయిల్ , ఎపిటిఎఫ్ (257) అధ్యక్షుడు రంగన్న , డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు రత్నం ఏసేపు , పిఆర్‌టియు నాయకులు బాబురావు , పిడిఅసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మయ్య, ఆర్‌యుపిపి నాయకులు నాగేంద్ర, ఎస్ఎల్‌టిఎ నాయకులు వెంకటేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ రాజ్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదోన్నతుల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. 95 శాతం అర్హత ఉన్న ఎటువంటి పదోన్నతులకు నోచుకోకుండా ఉన్నారన్నారు. పంచాయతీ రాజ్‌లో పనిచేసిన ఉపాధ్యాయులకు కూడా పదోన్నతుల కల్పనకై రాబోయే రోజుల్లో ఐక్య కార్యకరణ సమితి ఏర్పడి ఉద్యమించాలని పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న మైనార్టీ, వక్ఫ్ అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు పట్టణంలో సర్వే నంబర్ 62లోని అబ్దుల్ వహాబ్‌ఖాన్ టాంబ్‌కు చెందిన వక్ఫ్ భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నామని కర్నూలు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యదా సబీహాపర్వీన్, వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ సుహైల్ అన్నారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల నుండి శనివారం తెల్లవారు జామున 3 గంటల వరకు రెవెన్యూ పోలీసు శాఖల సహాయంతో నిలిపివేశారు. గతంలో రెండు సార్లు హెచ్చరిక ఇచ్చినప్పటికీ అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని సమాచారం అందిందన్నారు. అక్రమ నిర్మాణదారులు ఈ మేరకు రాత్రి 3 పెద్ద కాంక్రీట్ మిక్సర్ వాహనాలను ఉపయోగించి అక్రమ నిర్మాణం చేపడుతుండగా వెంటనే స్పందించి పోలీసు, రెవెన్యూ శాఖల అధికారుల సహకారంతో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయించామన్నారు. ఈ చర్య వల్ల ఒక ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నప్పటికీ, అక్రమ నిర్మాణాన్ని విజయవంతంగా నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం కన్వీనర్ సయ్యద్ మహ్మూద్ పీర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలను అడ్డుకుంటున్న అధికారులు

సభ పక్కదారి..!

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన గ్రామీణ నీటి సరఫరా-పారిశుధ్యం, పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్ శాఖ, రోడ్లు, విద్యుత్ సమస్యలను ఎజెండాగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య జడ్‌పిటిసిలకు అడుగడుగునా అడ్డు తగిలారు. ఇద్దరు మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు సమావేశానికి డుమ్మా కొట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గత ప్రభుత్వంలో సర్పంచులు దొంగలుగా దోచుకున్నారని, ఆ నిధులను వెనక్కు తెచ్చేలా విచారణ చేయించాలని ఆదోని ఎమ్మెల్యే ఆరోపించారు. సభ గందరగోళమైంది. ఎమ్మెల్యే మాటలను వెనక్కు తీసుకోవాలని జడ్‌పిటిసిలు పట్టుబట్టారు. కానీ జడ్‌పిటిసిలనే భయపెట్టేలా ఎదురు దాడి చేశారు. ఛైర్మన్ పాపిరెడ్డి కలుగజేసుకుని ఎమ్మెల్యే అలా మాట్లాడకూడదంటూ జడ్‌పిటిసిలను శాంతింపజేశారు. ఆదోని ఎమ్మెల్యే ఛైర్మన్ అనుమతి తీసుకోకుండా మాట్లాడుతూ... సర్పంచులు నిధులు ఏం చేశారో ఆధారాలతో నిరూపిస్తానని అన్నారు. ఆధారాలతో రావాలని జడ్‌పిటిసిలు గట్టిగా చెప్పడంతో ఆ సమస్యను ప్రస్తావించడం మానేశారు. నందికొట్కూరు జడ్‌పిటిసి హాస్టల్ సమీపంలోని మద్యం షాపును తొలగించాలని అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అడ్డు తగిలి వైసిపి పాలనలో గంజాయికి విద్యార్థులను బానిసలను చేశారని ఆరోపించారు. కొంతసేపు సభ గందరగోళమైంది. నంద్యాల కలెక్టర్ కలుగజేసుకుని నింబంధలకు విరుద్ధంగా మద్యం షాపు ఉంటే తొలగిస్తామని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

టమోటా రైతుల ఆవేదన

టమోటా ధర పతనం కావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత నాలుగు రోజుల నుంచి టమోటా ధర పతనం కావడంతో రైతులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో టమోటా ధర కిలో రూపాయికి పడిపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. పంటను సాగు చేయడానికి పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయటి మార్కెట్లో కిలో రూ.30తో ప్రజలకు విక్రయిస్తున్నారు. జిల్లా మార్కెట్ వ్యవసాయ అధికారులు స్పందించి మార్కెట్ వేలం పాటల్లో పాల్గొని టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరారు.

అమ్మో..బిల్లు...

ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 12 లక్షల వరకూ గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొంతుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానివే. రెక్కాడితేగాని, డొక్కాడని కుటుంబాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ బిల్లుల పేరుతో ప్రభుత్వాలు జనాన్ని పీక్కుతింటున్నాయి. వాడుకున్న కరెంటుకు కాకుండా ఫిక్స్‌డ్ చార్జీ, కస్టమర్ చార్జీ, ఇడి, సర్ చార్జీ, ఇడి ఐఎన్‌టి, ఎఫ్‌పిపిసిఎ, ఎపిపిపిసిఎ2 చార్జీల పేరుతో వీర బాదుడు బాదుతోంది. వాడుకున్న కరెంటుకు, వస్తున్న బిల్లుకు సంబంధం లేకుండా పోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. శీతాకాలంలో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుంది. ఇప్పుడు ఇంత పెద్దమొత్తంలో బిల్లు వస్తే వేసవిలో పరిస్థితి ఏమిటనే భయం అందరినీ వెంటాడుతోంది. చిరువ్యాపారులు సైతం కరెంటు బిల్లులు చూసి గుండెలు బాదుకుంటున్నారు. దీంతో ఆ భారం సైతం జనాలపై పడనుంది. విద్యుత్ భారాల విషయంలో ప్రభుత్వం తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీల పెంపుదలపై అప్పటి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన టిడిపి, బిజెపి, జనసేన, ఇప్పుడు కూటమి కింద అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత దారుణంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కన్పిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయనే చర్చ జనాల్లో సాగుతోంది.

అవీ..ఇవీ..అన్నీ..

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ డే నిర్వహించారు. పెరిగిన విద్యుత్ బిల్లులను సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు కొనసాగాయి.

క్రీడాకారులను, షీల్డు ,శాలువాతో అభినందిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ సాధన

జిల్లాస్థాయి ఉషు, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు డాక్టర్ శంకర్ శర్మ అభినందన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

బాలికల్లో ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ సూచించారు. కర్నూల్ నగరంలోని కింగ్‌మార్కెట్ వద్దఉన్న మున్సిపల్ హైస్కూల్ పార్కులో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఉషు, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను షీల్డులు అందజేసి అభినందించారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం నేపథ్యంలో మహిళలపై అత్యాచార సంఘటనలు అధికంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు ఆత్మ రక్షణ కోసం వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడం కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఎంతో అవసరం అని చెప్పారు. బాలికలకు సంబంధించి కరాటేలు శిక్షణను ప్రోత్సహించేందుకు తాను ముందుకు వస్తున్నట్లు వివరించారు. కరాటే శిక్షకుడు టి శ్రీనివాసులును డాక్టర్‌శంకర్‌శర్మ అభినందించారు. కర్నూల్ నగరంలో క్రీడల అభివృద్ధికి నిరంతరం తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు.

పెమీక్రిస్మస్ వేడుకలో కేక్ కట్‌చేసి తినిపిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

ప్రేమతత్వమే క్రీస్తు సందేశం

నగరపాలక కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రేమతత్వమే క్రీస్తు సందేశమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు పేర్కొన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు, కమిషనర్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ముందుగా సిలోహు చర్చి పాస్టర్ అష్కనాజ్ వాక్య సందేశమిచ్చి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి, క్యాండిల్స్ వెలిగించి క్రీస్తు జననాన్ని గుర్తు చేసుకున్నారు.కమిషనర్ ఉద్యోగులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ తోటి వారిని ప్రేమించడమే యేసు క్రీస్తు లోకానికి చూపిన మార్గమని, శాంతి, సమానత్వం కోసం ఏసు క్రీస్తు చెప్పిన బోధనలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. క్రీస్తు దీవెనలతో నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యములతో జీవించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్ఒలు ఇశ్రాయేలు, జునైద్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఇ శేషసాయి, సూపరింటెండెంట్లు స్వర్ణలత, సుబ్బన్న, రామకృష్ణ, టిపిఆర్ఒ వెంకటలక్ష్మి, కార్యదర్శి నాగరాజు, ఇతర సిబ్బంది మురళీ, కృష్ణమోహన్, సూర రంగాబాబు, రవి, అంజాద్ బాష, వీరకుమార్, మన్సూర్, రాజు, రాము, అమర్, నాగరాజు పాల్గొన్నారు.

వంకలో బోల్తాపడిన లారీ

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం గిరిగెట్ల గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున భారీ లోడుతో వెళుతున్న లారీ అదుపుతప్పి వంకలో పడిపోయింది. పత్తికొండ-గుత్తి రహదారిలో కర్ణాటక రాష్ట్రం రాయచూరు నుంచి చెన్నైకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

ఉమ్మడి జిల్లాలో 376 సంఘాలు, 3597 టిసీలు ఏకగ్రీవం-నంద్యాల జిల్లాలో 102 టిసిలు, 8 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగలేదు

గౌరుదంపతులను సత్కరిస్తున్న సాగునీటి సంఘం అధ్యక్షులు పి.మౌలాలి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఉమ్మడి కర్నూలు జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఎట్టకేలకు ప్రశాంతంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ప్రాదేశిక నియోజకవర్గాలు (టిసి) సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 384 సాగునీటి సంఘాలకు గాను 376 సంఘాలకు ఏకాభిప్రాయంతో (ఏకగ్రీవం) ఎన్నికలు జరిగాయి. నంద్యాల జిల్లాలో 8 సంఘాలకు ఎన్నికలు జరగలేదు. ఈ సంఘాలకు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారా వాయిదా వేస్తారా అనే అంశంపై స్పష్టత రాలేదు. ఎన్నికల నిర్వహణ సంఘాలకు జరగని ఎన్నికల అంశాలపై కాడా కమిషనరు, జిల్లా కలెక్టరుకు నివేదిక ఇస్తామని నంద్యాల జిల్లా ఎన్నికల నోడల్ అధికారి వరప్రసాదరావు, జలవనరులశాఖ అధికారి సుబ్బరాయుడు తెలిపారు. టిసి ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 3699 కుగాను 3597 ఏకగ్రీవం కాగా నంద్యాల జిల్లాలో 102 టిసిలకు ఎన్నికలు జరగలేదు. కర్నూలు జిల్లాలో 1212 టిసిలకు గాను 1212 ఏకగ్రీవమయ్యాయి. నంద్యాల జిల్లాలో 2487 టీసీలకుగాను 2385 ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో నీటిసంఘాల ఎన్నిక ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల సూచనలు సలహాల మేరకు నీటిపారుదలశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. పలుదఫాలుగా వాయిదాలు పడుతూ వస్తున్న నీటిసంఘాల ఎన్నిక ఎట్టకేలకు ఇలా జరిగాయి. పలుచోట్ల వైసిపి ఎన్నికలకు దూరంగా ఉండటంలో టిడిపికి చెందిన వారే ఏకగ్రీవమయ్యారు.

కర్నూలు హాస్పిటల్ : కల్లూరు మండలం 58వ నీటి సంఘం అధ్యక్షునిగా పింజరి మౌలాలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు పెద్దపాడు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. 12 కమిటీలకు ఎన్నికలు నిర్వహించగా 12 టిసిలు ఏకగ్రీవంగా ఎన్నికయినాయి. పందిపాడు మూడు టిసిలు , లక్ష్మి పురం ఒక టిసి, సల్కాపురం మూడు, పెద్దపాడు మూడు, కల్లూరు 2 టిసిలు ఉన్నాయి. అధ్యక్షులుగా సల్కాపురం పింజరి మౌలాలి, ఉపాధ్యక్షులుగా పందిపాడు కురువ శేఖర్ ఎన్నికయ్యారు. చిన్నటేకూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా కురువ వగ్గురాముడు ,ఉపాధ్యక్షులుగా కమాల్‌బాష, మరో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన పింజరి మౌలాలి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిని టిడిపి నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డిని కలిసి శాలువా పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

కోడుమూరు రూరల్: సాగునీటి వినియోగదారుల సంఘం 10 గోరంట్ల చెరువుకు సంబంధించిన ఎన్నికలలో 12 మంది టిసి మెంబర్స్ ఏకగ్రీవంగా అదేవిధంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా పసుల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా లింగుట్ల, బాలప్ప ఎన్నికయ్యారు.

తుగ్గలి: తుగ్గలి మండలంలో జొన్నగిరిలో జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలులో అధ్యక్షుడిగా గుంత రంగస్వామి, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సాగునీటి సంఘం ఎన్నికల అధికారి రంగనాయక్ అధికార పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యక్షులుగా బంటుపల్లి ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికార పత్రాన్ని అందజేశారు. బొందిమడుగుల సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నునుసురాళ్ల దూదేకొండ రామాంజనేయులు, చెన్నంపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి, పగిడిరాయి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగాఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

సి బెళగల్ : మండలంలో బ్రాహ్మణ దొడ్డి - 47,కొండాపురం-49, బెళగల్ -42,పోలకల్ - 48 సాగునీటి కేంద్రాలలో చైర్మన్, ఉప చైర్మన్ పదవుల కోసం ఎన్నికలు జరిగాయి. అధికార పార్టీ చైర్మన్, ఉప చైర్మన్ పదవులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం, పిఆర్ఎఇ వెంకట్ ప్రకాష్‌లు పాల్గొన్నారు. బ్రాహ్మణ దొడ్డి పరిధిలో చైర్మన్‌గా వడ్డే పెద్ద లక్ష్మన్న, ఉప చైర్మన్‌గా సింగనగేరి నాగరాజు, పోలకల్ చైర్మన్‌గా చిన్న రంగన్న, ఉప చైర్మన్‌గా గుండ్లకొండ గోవింద్, సిబెళగల్ చైర్మన్‌గా ప్రతాప్ రెడ్డి, ఉప చైర్మన్‌గా రంగన్న, కొండాపురం పరిధిలో చైర్మన్‌గా చిన్న తిమ్మప్ప, ఉప చైర్మన్‌గా శంకర్ బాబూరెడ్డి ఎన్నికయ్యారు. బ్రాహ్మణదొడ్డిలో ఎన్నిక ఆరంభంలో కాస్త రసాభసాగా సాగింది. ఆందోళనకుదిగిన జూలకల్ సుధాకర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వెల్దుర్తి : వెల్దుర్తి మండలంలో ఆరు సాగునీటి సంఘాల ఎన్నికలలో అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్దుర్తి లోని వీరన్నగట్టు చెరువుకు గోపాల్‌గౌడ్, కాంథాన్ చెరువుకు అనకల కిట్టు, గోవర్ధనగిరి చెరువుకు రామకృష్ణారెడ్డి, సూదేపల్లి చెరువుకు వడ్డే మద్దయ్య, లక్ష్మి నగరం చెరువుకు మురళీధర్ రెడ్డి, నర్సాపురం చెరువుకు వెంకటేశ్వర్లు గౌడ్, లను ఆయా సాగునీటి సంఘాలలోని వినియోగదారులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

సిబెళగల్‌లో ఎన్నికయిన చైర్మన్లు

కోడుమూరులో ఎన్నికయిన టిసిలు, చైర్మన్‌లు

తుగ్గలిలో గెలిచిన టిసిలను ప్రకటిస్తున్న అధికారి

వెల్దుర్తిలో ఎన్నికయిన టిసిలను ప్రకటిస్తున్న అధికారులు

ఏకపక్షంగా సాగునీటి ఎన్నికలు

- వైసిపి నిరసనలు - మాజీ ఎమ్మెల్యే, పోలీసుల మధ్య వాగ్వాదం

మాజీ ఎమ్మెల్యే ఎర్రకోటతో వాగ్వాదానికి దిగిన పోలీసులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మండిపడ్డారు. మండలంలోని పార్లపల్లి, కడిమెట్ల క్లస్టర్ సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి నాయకులతో పోలీసులు కుమ్మక్కై గేట్లకు తాళాలు వేసి ఓటర్లు కాని వారితో ఓట్లు వేయించుకొని, వైసిపి నేతలు నామినేషన్లు దాఖలు వేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. శనివారం పోలింగ్ కేంద్రం మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సాగునీటి ఎన్నికలపై పోలీసులపై నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసులు, మాజీ ఎమ్మెల్యేకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ఓటర్లు రాకుండా టిడిపితో పోలీసులు కుమ్మక్కై ఏకపక్షంగా నిర్వహిస్తున్న ఈ ఎన్నికలు చెల్లుబాటు కాకుండా కోర్టు వెళ్తామని తెలిపారు. దీనిపై ఎంత వరకైనా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎర్రకోట యువ నాయకులు రాజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి కూలీ మృతికి నివాళి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

గుండెపోటుతో మృతి చెందిన ఉపాధి కూలీకి అధికారులు నివాళులర్పించారు. మండలంలోని దైవందిన్నె గ్రామానికి చెందిన ఉపాధి కూలీ మాల మల్లేష్ ఉపాధి పనిలో భాగంగా పని చేస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో ఇంటికొచ్చారు. హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అత్యవసర చికిత్స చేసి ఐసియులో ఉంచారు. శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సచివాలయం సెక్రటరీ, గ్రామ పెద్దలు శనివారం మల్లేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మల్లేష్‌కు నలుగురు సంతానం. అందరూ చిన్న పిల్లలు కావడంతో దైవందిన్నె గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నివాళు లర్పిస్తున్న పంచాయతీ సెక్రటరీ, అధికారులు

సభ్యత్వం ఇస్తున్న భాస్కర్ రెడ్డి, సాదీ రావుఫ్

సభ్యత్వ నమోదు ముమ్మరం

ప్రజాశక్తి - ఆదోని

గ్రామ వార్డుల్లో టిడిపి సభ్యత్వ నమోదు ముమ్మరం చేశామని టిడిపి మైనార్టీ నాయకులు సాదీ రావుఫ్ తెలిపారు. శనివారం పట్టణంలోని హవన పేటలో టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే సూరం భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు చేశారు. కాలనీకి చెందిన టిడిపి నాయకులు శబరీష, వెంకటేశులు, రామాంజి, జావీద్, అబ్దుల్లా, మహ్మద్ గౌస్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, మల్లేశ్వరప్ప, మద్దికేరి రామకృష్ణ, ఎమ్‌డి.హుస్సేన్, కారుమంచి, నారాయణపురం షాషావలీ, ఇస్వి శ్రీనివాసులు, బీటీ శీన, హోసల్లి రఘునాథ్ రెడ్డి, మదిరే మాజీ సర్పంచి గోవిందు, తిక్కన్న, సలకలకొండ శీన, విరుపాపురం బద్రి, రమేష్, షేకన్న, తిమ్మప్ప, మదిరే శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థిని కొట్టడం దారుణం

- విక్టరీ కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్

విజయ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని గీతా మందిర్ దగ్గర ఉన్న విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్‌లో ధర్మ తేజ అనే విద్యార్థిని క్రమశిక్షణ పేరుతో చితకబాదడం దారుణమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. డబ్బే ధ్యేయంగా అక్షరాలతో రూ.లక్షల వ్యాపారం చేస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యవేక్షణ లేకపోవడం వల్లే అరకొర వసతులతో.. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని చెప్పారు. అరకొర వసతుల మధ్య విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కోచింగ్ సెంటర్‌లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న విక్టరీ నవోదయ కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

వాగ్దానాలను విస్మరించిన 'కూటమి'

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు విమర్శించారు. ఈనెల 29, 30న ఎమ్మిగనూరులో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహించనున్నారు. శనివారం మహాసభ ఆహ్వాన సంఘం కమిటీ సమావేశం పి.గోవిందు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా వివక్షత చూపిస్తోందని, ఆంధ్రప్రదేశ్‌కు, కేరళ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు వెంటనే కేటాయించాలని తెలిపారు. కర్నూలు పశ్చిమ ప్రాంతం ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గాల్లో సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలని కోరారు. ఉపాధికి అవసరమైన పరిశ్రమలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం చేపట్టి ఉపాధి కల్పించాలని కోరారు. ఈనెల 29, 30న ఎమ్మిగనూరులో జరిగే సిపిఎం 23వ జిల్లా మహాసభల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను నిర్దేశిస్తుందని తెలిపారు. సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, సురేష్, రమేష్, తిమ్మన్న, కృష్ణ, వెంకటేష్, గోవర్ధనమ్మ, శైలజ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామాంజనేయులు

పట్టించుకోని ప్రభుత్వం

- మోకాళ్లపై నిలబడి మున్సిపల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఆదోని

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా తమ సహనాన్ని పరీక్షిస్తోందని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పీరా సాహెబ్, ప్రధాన కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమన్న తెలిపారు. శనివారం మున్సిపల్ పంపుహౌస్ నుంచి ఎంఎం రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన చేపట్టారు. తమ సమస్యలు న్యాయమైన వంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం లోకి రాగానే మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఇస్తున్న అరకొర వేతనంతో నిత్యావసర సరుకులు కొనలేక, ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఒక కుటుంబం జీవించాలంటే రూ.20 వేలు అవసరమని ప్రభుత్వమే చెబుతోందని, తమకు మాత్రం రూ.13 వేలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం తమ ఇబ్బందులను గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సర్వీసు పదేళ్లు పూర్తి చేసుకున్న వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే నీటి సరఫరాను నిలిపివేసి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఎమ్మెల్యేకు, ఛైర్మన్‌కు, కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని కోరారు. శివకుమార్, ఆంజనేయులు, కర్రెప్ప, తిమ్మప్ప, రామాంజనేయులు, భరత్, చంద్రశేఖర్, బాష పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

'సాగునీటి' ఎన్నికల్లో టిడిపి హవా

- పట్టు నిలుపుకున్న వైసిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని గ్రామాల్లో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి హవా కొనసాగగా వైసిపి పట్టు నిలుపుకుంది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి సంఘాల ఎన్నికల్లో మొత్తం 6 గ్రామాల్లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 66 టిసి మెంబర్ల ఎన్నికలను అధికారులు నిర్వహించారు. మాధవరం, మాలపల్లి, రచ్చుమర్రి, చెట్నేహళ్లి, బూదూరు, గ్రామాల్లో ఒక్కో కేంద్రం నుంచి 12 టిసి మెంబర్ల చొప్పున మొత్తం 60 టిసి మెంబర్లకు ఎన్నికలు జరిగాయి. 57 మంది టిడిపి మద్దతు దారులు గెలువగా, బూదూరు గ్రామం నుంచి వైసిపి నాయకులు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో 3 టిసి మెంబర్లను ఏకగ్రీవం చేసుకున్నారు. రాంపురం గ్రామంలో 6 టిసి మెంబర్లు ఉండగా మొత్తం వైసిపి చేజిక్కించుకుంది. మాధవరం నుంచి చిన్నభూంపల్లి భీమ రాయుడు అధ్యక్షులుగా, తిరుమల నాయక్ ఉపాధ్యక్షులుగా, మాలపల్లి నుంచి అధ్యక్షులుగా బోయ చంద్ర, ఉపాధ్యక్షులుగా వడ్డే గోవిందు, చెట్నేహళ్లి నుంచి బోయ నరసింహ, రామలింగప్పను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. బూదూరు గ్రామ నుంచి ఈడిగ శివన్న గౌడు అధ్యక్షులుగా, హరిజన ముక్కరన్న ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రాంపురం నుంచి కారుమంచి నారాయణ, జొక్కల అంజినయ్యను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. టిడిపి మద్దతుతో గెలిచిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు టిడిపి ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డికి, నాయకులు రామకృష్ణారెడ్డికి పూల మాలలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. తహశీల్దార్ ఎస్.రవి, ఎంపిడిఒ శోభారాణి, డిప్యూటీ తహశీల్దార్ సరస్వతి, విఆర్‌ఒలు భీమనగౌడు, భీమయ్య, ఆనందం, నరసప్ప, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, జక్కయ్య, టిడిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, చావిడి వెంకటేష్, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, గోపాల్, చేపల నాగేష్, అబ్రహాం, గుండ్రాయి నరసింహులు ప్రధాన పాత్ర పోషించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ రామాంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయగా డీఎస్పీ ఉపేంద్ర బాబు బూదూరు గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. **ఎమ్మిగనూరు (రూరల్)** మండలంలో సాగు నీటి సంఘాల ఎన్నికలు రసవత్తరంగా సాగాయి. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పార్లపల్లిలో అధ్యక్షులుగా సూర్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కురువ శివన్న ఎన్నికయ్యారు. కలగొట్లలో 12 టిసి మెంబర్లను టిడిపి కైవసం చేసుకుంది. డబ్ల్యుయుఎ-36కు అధ్యక్షులుగా హేమంత్ నాయుడు, ఉపాధ్యక్షులుగా కుమ్మరి శ్రీనివాసులును ఎన్నుకున్నారు. కొండమ్మ చెరువుకు సంబంధించి అధ్యక్షులుగా బోయ కౌలుట్లమ్మ, ఉపాధ్యక్షులుగా ఈ.నీలమ్మను ఎన్నుకున్నారు. **గోనెగండ్ల** మండలంలోని తుంగభద్ర దిగువ కాలువ పరిధిలో 3, గాజులదిన్నె ప్రాజెక్టు పరిధిలోని 5 కలిపి మొత్తం 8 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. వైసిపి నుంచి ఎటువంటి ప్రతిఘటన లేకపోవడంతో అధికార టిడిపి ఏకగ్రీవాలతో కైవసం చేసుకుంది. కుమారస్వామి, ఎంపిడిఒ మణి మంజరి, ఇఒఆర్‌డి అనంతశయన, జిడిపి ఎఇ చిన్న అలీ, ఎల్‌ఎల్‌సి ఎఇ ఉదయ భాస్కర్, ఎంఇఒ రామాంజనేయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ ఉపేంద్ర బాబు గ్రామాల్లో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎల్‌ఎల్‌సిలోని గోనెగండ్ల డిపి-86కు అచ్చుగట్ల హుస్సేన్, పిడి - కళ్లపారి రంగముని, ఎంఎల్‌ఎస్‌పి డిస్ట్రిబ్యూటర్‌కు కురువ శ్రీనివాసులు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాజులదిన్నె ప్రాజెక్టు పరిధిలోని హెచ్.కైరవాడికి రామ నరసప్ప గౌడు, ఒంటెడుదిన్నెకు పుట్టపాశం బడేసా, ఎస్.లింగందిన్నెకు కురువ రంగన్న, తిప్పనూరుకు బోయ కౌలుట్ల, కున్నూరుకు కుమ్మరి కృష్ణమూర్తి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **కౌతాళం** మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అన్ని స్థానాలను కూటమి ప్రభుత్వం ఏకగ్రీవం చేసుకుంది. తహశీల్దార్ రజనీకాంత్, ఎంపిడిఒ సుబ్బరాజు వివరాల మేరకు... ఎల్‌ఎల్‌సి పరిధిలోని రౌడూరు కాలువకు అధ్యక్షులుగా పంపన్న గౌడ్, ఉపాధ్యక్షులుగా మాబు సాబ్, బదినేహాల్ కాలువకు అధ్యక్షులుగా టిప్పు సుల్తాన్, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, కౌతాళం-1 అధ్యక్షులుగా రఘురాం, ఉపాధ్యక్షులుగా ఆంజనేయరాజు, కౌతాళం-2కు చిన్న సిద్దప్ప, ఉపాధ్యక్షులుగా కురువ రంగస్వామి, హాల్వి అధ్యక్షులుగా భీమన్న, ఉపాధ్యక్షులుగా వడ్డే ఉసేని, కుంభాలనూర్ అధ్యక్షులుగా మహేష్, ఉపాధ్యక్షులుగా ఈరన్న, మైనర్ ఇరిగేషన్ చెరువు అధ్యక్షులుగా దేవప్ప గౌడ్, ఉపాధ్యక్షులుగా వడ్డే ఎల్లప్ప ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు ప్రకటించారు. టిడిపి సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, మాజీ మండల అధ్యక్షులు చందా ఖాన్, సాయిబాబా, అడివప్ప గౌడ్, సురేష్ నాయుడు, వెంకటపతి రాజు, చిన్న సిద్దయ్య, హాల్వి సిద్దప్ప, వీరేష్, రాజానందు, శివమూర్తి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** - 1 (20), పెద్దకడబూరు - 2 (21), చిన్నతుంబళం - 23, హెచ్.మురవణి-26 సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిసి మెంబరుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కంబళదిన్నె - 22లో టిడిపిలో గ్రూపు పోరుతో 12 టిసిలకు బోయ నాగేంద్ర, మాజీ ఎంపిటిసి ఈరప్ప నాయుడు గ్రూపు బరిలో నిలిచారు. ఇందులో నాగేంద్ర గ్రూపు ఏడుగురు, ఈరప్ప నాయుడు గ్రూపు ఐదుగురు విజయం సాధించారు. హెచ్.మురవణి-26లో 4వ నెంబర్‌కు నరవ రమాకాంతరెడ్డి గ్రూపు సత్యగౌడ్, తిక్కారెడ్డి గ్రూపు రంగన్న మధ్య పోటీ నెలకొంది. ఓటింగ్‌లో సత్యగౌడ్ 7 ఓట్లతో విజయం సాధించారు. పెద్దకడబూరు-1 (20)లో బసవాసి కింద ఉన్న 6 టిసి మెంబర్ల ఎన్నికలపై బసవాసి వైసిపి నేత బసిరెడ్డి, టిడిపి నేత అయ్యలప్ప మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. టిడిపి నేత నరవ రమాకాంతరెడ్డి కలుగజేసుకొని రాజీ చేసే ప్రయత్నం చేశారు. అయ్యలప్పను ఎన్నికల కేంద్రం నుంచి బయటకు పంపారు. పెద్దకడబూరు-1 (20) అధ్యక్షులుగా నరవ రమాకాంతరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోటేకల్ ఆదెప్ప, పెద్దకడబూరు-2 (21) అధ్యక్షులుగా కల్లుకుంట అల్లింగప్ప, ఉపాధ్యక్షులుగా బొగ్గుల క్రాంతి కుమార్, కంబళదిన్నె - 23కు అధ్యక్షులుగా కురువ గజ్జెల చిన్న నాగన్న, ఉపాధ్యక్షులుగా సారాయి చిన్న వీరేష్, చిన్నతుంబళం - 23కు అధ్యక్షులుగా చాకలి నారాయణ, ఉపాధ్యక్షులుగా బోయ చంద్ర, హెచ్.మురవణి-26కు అధ్యక్షులుగా సత్యగౌడ్, ఉపాధ్యక్షులుగా బోయ యంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుం డా కోసిగి సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారులుగా తహశీల్దార్ శ్రీనాథ్, ఎంపిడిఒ జయ రాముడు, ఎఇలు సాయికుమార్, చిన్నరాజప్ప, రాజశేఖర్ వ్యవహరించారు. టిడిపి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, నాయకులు మల్లికార్జున, మీ సేవ ఆంజనేయులు, తలారి అంజి, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నరసన్న, ఆశన్న, విజయ్ కుమార్, చిన్నతుంబళం వీరేష్ గౌడ్, సిద్దప్ప గౌడ్, చంద్రశేఖర్, శివ, హనుమంతు, నరసింహులు, మీసేవ నరసప్ప, కల్లుకుంట దాసప్పరెడ్డి, తాయన్న, సర్దార్ బాషా, కంబళదిన్నె నాగేంద్ర, జాలవాడి ముక్కన్న, హెచ్.మురవణి జనార్దన్, రామలింగ, కంబదహాల్ మునెప్ప, మర్దకల్, నరసప్ప పాల్గొన్నారు. **హోళగుంద** మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. హోళగుంద జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎల్‌ఎల్‌సికి సంబంధించిన డబ్ల్యుయుఎ-4 అధ్యక్షులుగా టిడిపి నాయకుడు మిక్కిలిని శివప్రసాద్, డబ్ల్యుయుఎ-3 అధ్యక్షులుగా ఉస్మాన్ సాబ్, గజ్జెహళ్లి గ్రామానికి సంబంధించిన డబ్ల్యుయుఎ అధ్యక్షులుగా పెద్ద ఎర్రిస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హెబ్బటం మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి పెద్ద వంక, తెల్లవంక చెరువులకు ఎన్నికలు సాయంత్రమైనా జరగలేదు. ఈడిగ గోవింద గౌడ్, రాజా పంపన గౌడ్, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, బిజెపి పంపాపతి పాల్గొన్నారు. **దేవనకొండ** మండలం కరివేముల, మాచాపురం, నేలతలమరి గ్రామాల్లో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మాచాపురం ఛైర్మన్‌గా లక్ష్మన్న, వైస్ ఛైర్మన్‌గా వెంకన్న, నేలతలమరి ఛైర్మన్‌గా చాకలి మాదన్న, వైస్ ఛైర్మన్‌గా ఈడిగ రంగస్వామి, కరివేముల ఛైర్మన్‌గా అబ్బ రంగన్న, వైస్ ఛైర్మన్‌గా చిన్న వీరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీ తహశీల్దార్ సుదర్శనం, మైనర్ ఇరిగేషన్ ఇంజినీర్ సోమన్న, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, టిడిపి నాయకులు గిడ్డయ్య గౌడ్, మాచాపురం సురేష్ పాల్గొన్నారు. **నందవరం** మండల కనకవీడు గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి. ముగతి, సోగనూరు, నందవరం, టిసి కులూరు, కనకవీడు ఎల్‌ఎల్‌సి 12 మందికి గాను 11 మంది టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా బి.వీరేష్, ఉపాధ్యక్షులుగా బలరాం, బోయ రామలింగ, సి.రాజన్న, సమియల్, పెద్దయ్య, పి.నబీసాబ్, రాంబాబు, నాగరాజు, ముగతి గ్రామానికి చెందిన విశ్వనాథ్ రెడ్డి, పెద్దనరసన్న, దమ్మిడి సోమేష్ ఎన్నికయ్యారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందవరం ఎస్ఐ శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు. తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ జెర్మియ, టిడిపి నాయకులు ముగతి భార్గవ్ యాదవ్, డబ్బా ఈరన్న, సోమేష్, చంద్ర, బడేసాబ్, ధనుంజయ, విశ్వనాథ్ పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో డబ్ల్యుయుఎ-6 ఎల్‌ఎల్‌సి ఛైర్మన్‌గా గురిలింగప్ప, వైస్ ఛైర్మన్‌గా ఎమ్‌డి.హళ్లి గ్రామానికి చెందిన వీరనాగప్పతోపాటు 9 మంది టిసి మెంబర్లుగా టిడిపి వారిని ఎన్నుకున్నారు. ఒక టిసి మెంబర్‌ను వైసిపి నుంచి ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. మండలంలోని సంతేకుడ్లూరు గ్రామంలో డబ్ల్యుయుఎ-7 ఎల్‌ఎల్‌సి ఛైర్మన్‌గా బసాపురం రామస్వామిని, వైస్ ఛైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డిని ఎన్నుకున్నారు. రెండు టిసి మెంబర్లు వాయిదా పడగా, ఒక టిసి మెంబర్‌గా బిజెపి వారిని ఎన్నుకోగా, ఏడుగురు టిసి మెంబర్లుగా టిడిపి వారిని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి చెన్నకేశవులు తెలిపారు. అలాగే ధణాపురం గ్రామంలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు ఛైర్మన్‌గా శివరాజ్ కుమార్, వైస్ ఛైర్మన్‌గా వీరభద్ర గౌడ్‌ను, నలుగురు టిసి మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సాంబయ్య తెలిపారు. నాగనాథనహళ్లి గ్రామంలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు ఛైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా చాకలి జగన్నాథ, నలుగురు టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి మధుకృష్ణ ఆచారి తెలిపారు. పెద్దహరివాణం గ్రామంలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకు ఛైర్మన్‌గా బి.ఉసేని, వైస్ ఛైర్మన్‌గా కె.రంగస్వామిని, నలుగురు టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇస్వీ గ్రామంలో ఛైర్మన్‌గా విరుపాక్షి రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా దాదావలీతో పాటు నలుగురు టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఎన్నికల అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఎన్నికైన వారందరికీ ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా డీఎస్పీ సోమనాథ్ ఆధ్వర్యంలో సిఐలు నల్లప్ప, శ్రీరాములు, సూర్యనారాయణ, ఎస్ఐలు నాగేంద్ర, రామనాథ్ బందోబస్తు నిర్వహించారు. **ఆదోని** నియోజకవర్గంలో 2 ఎల్‌ఎల్‌సి, 4 మైనర్ ఇరిగేషన్ నీటి సంఘాలకు జరిగిన ఎన్నికల్లో టిడిపి కూటమి నాయకులు విజయం సాధించారని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. గెలుపొందిన వారిని పూలమాలతో సన్మానించారు. కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, మారుతి నాయుడు ఉన్నారు. **ఆస్పరి** మండలం వెంగళాయి దొడ్డి, ముత్తుకూరు, చిన్నహోతూరు 3 చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. టిడిపి నాయకులు ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో అందరూ ఏకగ్రీవమయ్యారు. సాగునీటి సంఘాలకు తహశీల్దార్ శివశంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. వెంగళాయిదొడ్డి ఛైర్మన్‌గా ప్రధాని బసవరాజు, వైస్ ఛైర్మన్‌గా సిపిఐ కడివెల్ల మహేశ్వరి, ముత్తుకూరు ఛైర్మన్‌గా గోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా కురువ హనుమంతు, చిన్నహోతూరు ఛైర్మన్‌గా కొంక నాగేశ్వరరావు, వైస్ ఛైర్మన్‌గా ముసనపల్లి ఈశ్వరప్ప, 12 మంది టిసి మెంబర్లుగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. వైసిపి సర్పంచి తోజక్కప్ప, తిమ్మక్క, సాగునీటి సంఘం మాజీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, టిడిపి మాజీ ఎంపిటిసి మల్లి, మాజీ సర్పంచి కృష్ణారెడ్డి, టీడీపి నాయకులు హరి, శేషి రెడ్డి, నెట్టప్ప, వరదరాజులు, మధు, వీరేష్, శీనప్ప, వీరభద్రి పాల్గొన్నారు. **హాలహర్వి** మండలంలోని 7 సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆరింట్లో అధికార పార్టీ వారే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1 వాయిదా పడింది. చింతకుంట ఎబిసికి సంబంధించి ఫోరం లేక వాయిదా పడిందని ఎన్నికల అధికారి నాజ్మా భాను తెలిపారు. గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులు టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్‌ను కలిశారు. జె.హోసల్లి పూజారి మల్లప్ప, కామినహాల్ శ్రీనివాసులు, హర్ధగేరి హరినాథ్ రెడ్డి, బిలేహాల్ చంద్రన రెడ్డి, చింతకుంట సత్యప్పలు ఎన్నికయ్యారు. **చిప్పగిరి**లోని ఆలూరు బ్రాంచి కెనాల్ పరిధిలోని ఆరు సాగునీటి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఆరు సాగునీటి సంఘాల అధ్యక్షులుగాను 72 టిసి సభ్యులు ఏకగ్రీవమయ్యారు. వీరిలో దాదాపు 80 శాతం మందికి పైగా టిడిపి మద్దతుదారులే కావడంతో అన్ని నీటి సంఘాల అధ్యక్షుల పదవులను అధికార కూటమి రైతులు కైవసం చేసుకున్నారు. చిప్పగిరి, హాలహర్వి, ఆలూరు మండలాల పరిధిలో చిప్పగిరి సాగునీటి సంఘం అధ్యక్షులుగా చెరుకూరు ధనుంజయ, రామదుర్గం బెల్లంకొండ రామచంద్ర, మీసాల రామాంజనేయులు, హత్తి బెళగల్ నగరడోన కిష్టప్ప, అద్దిగేర హరినాథ్ రెడ్డి, చింతకుంట పంపాపతి సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఆరుగురిలో ఒకరిని ఈనెల 17న ఎబిసి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకుంటారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్, జడ్‌పిటిసి, రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షులు ఏరూరు మీనాక్షి నాయుడు, టిడిపి నాయకులు చిప్పగిరి రజిని, అమరేష్, పోతరాజు రాముడు, మిరపకాయల చంద్ర, బెల్డోన వెంకటేష్, భీమ లింగప్ప, సతీష్, రామదుర్గం తిమ్మయ్య, సురేష్, తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్, ఎంపిడిఒ అల్లాబకాష్, ఎస్ఐ సతీష్ కుమార్ పాల్గొన్నారు. **ఆలూరు** మండలం హత్తిబెళగల్ గ్రామంలో నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిసిలు, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నగరడోన కిష్టప్ప, మల్లికార్జునను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వెంకటేష్ గౌడ్ తెలిపారు. హత్తిబెళగల్ గ్రామ సచివాలయంలో హత్తిబెళగల్, రామదుర్గం, నగరడోన గ్రామానికి చెందిన సాగునీటి సంఘం, ఎంపిపి పాఠశాలలో హత్తిబెళగల్ గ్రామానికి చెందిన మైనర్ ఇరిగేషన్ సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. మొదట నామినేషన్లు పూర్తికాగా, మైనర్ ఇరిగేషన్ సాగునీటి సంఘానికి టిసిలు, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఈరన్న, రంగన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారి విజయ్ కుమార్, ఎన్నికల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బీవీని సన్మానిస్తున్న నాయకులు



హాలహర్వి



గోనెగండ్ల

చిప్పగిరి

ఆస్పరి

నందవరం...

మంత్రాలయం : ఫారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మంత్రాలయం : సన్మానిస్తున్న ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి



కౌతాళంలో టిప్పు సుల్తాన్‌ను సన్మానిస్తున్న నాయకులు



పెద్దకడబూరు



దేవనకొండ



ఆలూరు



పెద్దహరివాణం(ఆదోని)లో గురిలింగప్పను సన్మానిస్తున్న నాయకులు



ఆదోని : గెలిచిన వారిని సన్మానిస్తున్న ఉమాపతి నాయుడు



హోళగుంద

నోటీసు

మహారాజశ్రీ

IN THE COURT OF IInd ADDL. DISTRICT JUDGE KURNOOL AT ADONI
IA.No.197/2024 IN O.S. No. 16/2024

Y. VENKATESWARLU. ...పిటీషనర్

V/s

1) K.N.Baldev Singh
2) K.Rameswar Singh
3) K.N.Vijaya Lakshmi Bai
4) K.N.Sarita Bai
5) K.N.Sandeem Singh
6.K.N.Amitha Bai
7) Ramakrishna Singh
8) Sabitabai
9) Ajita Bai
10) Ranjita Bai
11) Udayakumari
12) Vasundara Bai
13) Surabhi Singh
14) Sai Ram Singh
15) K.N.Ganeswar Singh. ...రెస్పాండెంట్స్

Respondents: -
1.K.N.Baldev Singh, S/o. late Nagaraj Singh, Aged about 72 years, H.No. 4/230, Jain Temple, Shraff Bajar Street, Yemmiganur Town.
2. K.Rameswar Singh, S/o. late K.Nagraj Singh, Aged about 70 years, H.No. 12-2-422-841, Priya Colony, Gudimalkapur, Hyderabad City-2. Telangana State.
3. K.N.VijayalakshmiBai, W/o. late Maheswar Singh, 70 yrs
4. K.N.Sarita Bai, D/o. late Maheswar Singh, 50 yr
5. K.N.Sandeem Singh, S/o, late Maheswar Singh.52yrs
6. K.N.Amita Bal, Dio, late Maheswar Singh49 yr (From3 to 6 are residents of 11/88/9, Vinayak Nagar Colony. Near Bus Stand. Achampet, Mahaboobnagar District, Telangana State)
7. Ramakrishna Singh, S/o. late Chandanamati, 63 yrs
8. Sabitabai, S/o, late Chandanamati, 45 yrs
9. Ajita Bai, D/o. late Chandanamati, 43 yrs
10. Ranjita Bai, D/o. late Chandanamati, 42 yrs
11. Udayakumari, D/o late Nagaraj Singh 60 yrs.
12. Vasundara Bai, D/o. late Nagaraj Singh, 59 yrs
13. Surabhi Singh, D/o late Saraswathi Bai, 48 yrs
14. Sai Ram Singh, D/o, late Saraswathi Bai, 2 yrs
15. K.N.Ganeswar Singh, S/o late Nagaraj Singh. 64 yrs
(From 7 to15 are residents of H.No.4/230, Jain Temple, Shraff Bajar Street, Yemmiganur Town, Kumool District).

కోరుచు పిటీషన్‌ను దాఖలు చేసినందున యుందు విషయమై ఆక్షేపణలున్న 2024 డిసెంబర్ నెల 18వ తేదిన ఉదయం 10.30 గంటలకు వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(ఇట్లు కోర్టు ఉత్తర్వుల మేరకు)

TLV .Subramanya Sarma,
Cell :9393027712
Advocate for petitioner

SUMMONS
IN THE COURT OF IInd ADDL. DISTRICT JUDGE KURNOOL AT ADONI
OS.No.16/2024

Y. VENKATESWARLU. ...వాది

V/s

1) K.N.Baldev Singh
2) K.Rameswar Singh
3) K.N.Vijaya Lakshmi Bai
4) K.N.Sarita Bai
5) K.N.Sandeem Singh
6.K.N.Amitha Bai
7) Ramakrishna Singh
8) Sabitabai
9) Ajita Bai
10) Ranjita Bai
11) Udayakumari
12) Vasundara Bai
13) Surabhi Singh
14) Sai Ram Singh
15) K.N.Ganeswar Singh. ...ప్రతివాది

DEFENDANTS: -
1.K.N.Baldev Singh, S/o. late Nagaraj Singh, Aged about 72 years, H.No. 4/230, Jain Temple, Shraff Bajar Street, Yemmiganur Town.
2. K.Rameswar Singh, S/o. late K.Nagraj Singh, Aged about 70 years, H.No. 12-2-422-841, Priya Colony, Gudimalkapur, Hyderabad City-2. Telangana State.
3. K.N.VijayalakshmiBai, W/o. late Maheswar Singh, 70 yrs
4. K.N.Sarita Bai, D/o. late Maheswar Singh, 50 yr
5. K.N.Sandeem Singh, S/o, late Maheswar Singh.52yrs
6. K.N.Amita Bal, Dio, late Maheswar Singh49 yr (From3 to 6 are residents of 11/88/9, Vinayak Nagar Colony. Near Bus Stand. Achampet, Mahaboobnagar District, Telangana State)
7. Ramakrishna Singh, S/o. late Chandanamati, 63 yrs
8. Sabitabai, S/o, late Chandanamati, 45 yrs
9. Ajita Bai, D/o. late Chandanamati, 43 yrs
10. Ranjita Bai, D/o. late Chandanamati, 42 yrs
11. Udayakumari, D/o late Nagaraj Singh 60 yrs.
12. Vasundara Bai, D/o. late Nagaraj Singh, 59 yrs
13. Surabhi Singh, D/o late Saraswathi Bai, 48 yrs
14. Sai Ram Singh, D/o, late Saraswathi Bai, 2 yrs
15. K.N.Ganeswar Singh, S/o late Nagaraj Singh. 64 yrs
(From 7 to15 are residents of H.No.4/230, Jain Temple, Shraff Bajar Street, Yemmiganur Town, Kumool District).

ఈ దావాలో పరిహారం నిమిత్తం నీమీద దావాచేసి యుండుటవలన స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరుద్వారాగాని, అట్లని ప్రశ్నలకు వుత్తరము చెప్పగూడిన కూడా వచ్చే ఏదో ఒక మనిషి ద్వారా గాని సదరు దానాకు ప్రత్యుత్తరము చెప్పగలందులకు 2024 డిసెంబర్ నెల 18వ తేదిన ఉదయం 10.30 గంటలకు మరియు ఈ సమనుతో పంపిన ప్లెయింటు కాపి ననుసరించి ఆ రోజున మీరు ఈ దావాలో సంజాయిషీ చెప్పు రిటెన్ స్టేటుమెంట్ ఈ సమను, మరియు ఆరోజున మీరు ఆధార పడనటువంటిని, మీ ఆధీనములో నున్నటువంటీన్నీ మీ ప్రతివాదమునకు గానీ, మినహాయింపు వాదనకు గాని Counter Claim గాని, అవసరమైన సమస్త దస్తావేజులు దాఖలు చేయుటకున్నూ, మరియు మీ ఆధీనములో నున్నను. లేకున్నను మీరు మీ ప్రతివాదన మినహాయింపు Counter Claim లకు ఆధారపడు సమస్త దస్తావేజుల జాబితాలో మీ రిటెన్ స్టేట్మెంటుకు అనుబంధముగా, చేర్చుటకు, ఆదేశించటమైనది. పై చెప్పబడ్డ దినమందు నీవు హాజముగాకుండా తప్పిపోయే యెడల నీ పరోక్ష మందు ఆ వ్యాజ్యమును విమర్శచేసి తీర్మానించటమగునని మీరు తెలుసుకోవలసినది.

(ఇట్లు కోర్టు ఉత్తర్వుల మేరకు)

TLV .Subramanya Sarma,
Cell :9393027712
Advocate for petitioner